COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేదీ : 27 మే, 2018.**

# మాదాల రంగారావు మృతికి సంతాపం

ప్రముఖ సినీ నటులు మాదాల రంగారావు మృతికి సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటిస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

మాదాల రంగారావు తన నటనతో సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. అభ్యుదయ సినిమాల్లో నటిస్తూ దోపిడీ, అణచివేత, అవినీతి వంటి సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కృషి చేశారు. తమ సహచరులు టి.కృష్ణ, పోకూరి బాబూరావులతో కలిసి ఈతరం ఫిలిమ్స్ పతాకంపై వచ్చిన అనేక సినిమాలు ప్రజలను ముఖ్యంగా యువతను ఆలోచింపజేశాయి. మాదాల రంగారావు నటనలోనే అభ్యుదయవాదిగా కాక నిజ జీవితంలోనూ కమ్యూనిస్టు అభిమానిగా చివరికంటా కొనసాగారు. ఆయన మృతితో ఒక అభ్యుదయ కళాకారున్ని కోల్పోయాము. ఆయనకు నివాళులర్పిస్తూ రేపు ఉదయం హైదరాబాద్‌లో జరిగే అంత్యక్రియల్లో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు పాల్గొననున్నారు.

**(జె. ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి